సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
21 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

## స్ట్రాంగ్ రూములకు

# మూడంచెల భద్రత

### ప్రాంగణం మొత్తం సి.సి కెమెరాల పర్యవేక్షణలో ఉంచేలా ఏర్పాట్లు

### ఐ.డి కార్డులు పరిశీలించి, క్షుణ్ణంగా తనిఖీ తరువాతే సిబ్బందికి అనుమతి

### కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శివారులోని (టంగుటూరు) రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ.వి.ఎంల సెంట్రలైజ్డ్ స్ట్రాంగ్ రూమును కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్ సోమవారం సందర్శించారు. జూన్ నాలుగో తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం కూడా ఇక్కడే ఉన్నందున కౌంటింగ్ హాల్స్ కోసం చేస్తున్న ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ.వి.ఎం.లు స్టోర్ చేసినందున ఈ ప్రాంగణానికి సాయుధ బలగాలతో మూడంచెల భద్రతను కల్పించామన్నారు. ప్రాంగణం మొత్తాన్నీ సి.సి కెమెరాల పర్యవేక్షణలో ఉంచామన్నారు. ఐ.డి కార్డులను పరిశీలించి, క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే ఇందులోకి సిబ్బందిని అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపునకు అనుగుణంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు, అందులో టేబుల్స్ వేసే విధానం, పార్కింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు విషయంలో సిబ్బందికి పలు సూచనలు చేశామన్నారు. ఈ ప్రాంగణంలో కమాండ్ మరియు కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, పోటీ చేసిన అభ్యర్థులు, వారి తరపున ఏజెంట్లుగానీ, ప్రతినిధులుగానీ తమ ఐ.డీ. కార్డులను చూపించి ఇందులో కూర్చుని సి.సి కెమెరాల ద్వారా స్ట్రాంగ్ రూముల వద్ద పరిస్థితిని పరిశీలించవచ్చని కలెక్టర్ చెప్పారు. కౌంటింగ్ సిబ్బందికి కూడా ఈ ప్రాంగణంలోనే త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట గిద్దలూరు ఆర్.ఓ డి. నాగజ్యోతి, ఇతర అధికారులు ఉన్నారు.





8 లో...

## ప్రకాశం పంతులు ఆశయస్ఫూర్తితో

## జిల్లా అభివృద్ధికి చర్యలు





8 లో...

## ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిస్థాయిలో కట్టడి చేయాలి: కలెక్టర్ పి.రంజిత్‌భాషా



వైశాఖమాసం శుక్లపక్ష త్రయోదశి సోమవారం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహరక్షేత్రంలో సాయంత్రం శ్రీ పార్వతీ సమేత శ్రీ నగేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రదోష సమయాన జరిగిన విశేష పూజా కార్యక్రమంలో రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపంలో వెంచేసి వున్న శ్రీ నగేశ్వరస్వామి వారికి, నందీశ్వర స్వామివారికి ప్రదోషకాల పూజలు, అభిషేకాలను నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.



8 లో...

## నీటి కోసం రోడ్డెక్కిన కొప్పోలువాసులు

## తెలుగు సినీ సంగీత వెన్నెల సిరివెన్నెల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు సినీ సాహిత్య జగతిలో సిరివెన్నెల సీతారామ శాస్త్రి పున్నమి వెన్నెలలు కురిపించారని రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన సిరివెన్నెల సీతారా మ శాస్త్రి 69వ జయంతి సభకు సాహితీ భారతి అధ్యక్షు లు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. సిరివె న్నెల 800ల పైచిలుకు సినిమాలకు 3000 పాటలకు పైగా రచించారన్నారు.సిరివెన్నెల 11 నంది మరియు 4 ఫిలిం ఫేర్ అవార్డులతో సత్కరిం పబడ్డారు అని తెలి పా రు.సాహితీ భారతి కోశాధికారి ఆదం సఫీ మాట్లాడుతూ సిరివెన్నెల సీతారామ శాస్త్రి విధాత తలపున ప్రభవించి నది, ఆది భిక్షువు వాడినేది కోరేది,జగమంత కుటుంబం నాది,నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని,బోటనీ పాఠ ముంది. ఈ సభలో మర్రి మాల్యాద్రి రావు, మున్నం మ స్తాన్ రెడ్డి, కీర్తి వెంకయ్య,ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాస రా వు,బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి, కొమ్మూ రి సీతా రామాంజ నేయులు తదితరులు సిరివెన్నెల సీతారా మ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహా శాంతి పూర్వక అష్టోత్తర శత కలశాభిషేకం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ భావపురి శ్రీనివాస శ్రీ విఖనస ఆశ్రమములో లోక కళ్యాణార్థం సంకల్పించిన శ్రీ లక్ష్మీ నారాసింహ సుదర్శన మహా యాగములు, శ్రీనివాస కళ్యాణ మహోత్సవములు సంవత్సర కాలము సంకల్పించి, నేటికీ 14 సుదర్శన యాగములు,14 శ్రీనివాసకళ్యాణములు పూర్తయిన సందర్భముగా 108 మంది దంపతులతో, 108 కలశములతో మహా శాంతి పూర్వక అష్టోత్తర శతకలశ అభిషేక కార్యక్రమములు అత్యంత వైభవముగా జరిగినవి. ఈ కార్యక్రమంలో 500 మంది పైగా భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాదమును స్వీకరించారని ఆశ్రమ అధ్యక్షులు ఎన్వీఎస్. కృష్ణమాచార్యులు తెలిపారు.ఈ ఉత్సవమునకు ఉమ్మారెడ్డి వీరేంద్ర కుమార్ తగు సహాయ సహకారములు అందించినారు. ఈ కార్యక్రమంలో రాజు, మురళి, రాజశేఖర్, స్వర్ణ రవి, ఆంజనేయులు, వీర రాఘవ స్వామి, విజయ సారధి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి డిగ్రీ మూల్యాంకనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంబంధించిన మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్, రెండవ సంవత్సరం నాలుగువ సెమిస్టర్ సంబంధించిన మూల్యాంకనం స్థానిక డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఒంగోలు యందు రేపు ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవుతాయని క్యాంప్ ఆఫీసర్ అయిన డాక్టర్ డి.కళ్యాణి ఒక్క ప్రకటనలో తెలియజేశారు. బి.యస్సి అన్నీ సబ్జెక్ట్స్, బి.ఎ.కి సంబంధించిన ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, బీకాం కామర్స్ సంబంధించిన అన్ని సబ్జెక్టులు పేపర్లు వచ్చినాయి అని క్యాంప్ ఆఫీసర్ పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా యందు ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాల అధ్యాపకులు అందరూ తమ యూనివర్సిటీ అపాయింట్మెంట్ ఐడి కార్డు, పర్సనల్ ప్రొఫైల్, కళాశాల రిలీవింగ్ తీసుకొని రావాలని, అందరూ హాజరు కావలసిందిగా క్యాంప్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. యూనివర్సిటీకి సంబంధించిన అపాయింట్మెంట్ ఐడి కార్డులు తమ కళాశాలలో ఉన్నాయని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ లెటర్ ద్వారా నుండి ఐడి కార్డులు పొందవలెను అని క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ డి.కళ్యాణి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మండల కేంద్రంలో పడకేసిన పారిశుద్ధ్యం

- పట్టించుకోని పంచాయతీ, అధికారులు
- రహదారులపై మురుగునీరు, ప్రజల అవస్థలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రధానరహదారి బ్యాంకు పరిసరాల్లో సైడు కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి ఇటీవల కురిసిన వర్షాలకు మురుగునీరు రహదారిపై రావడంతో వాహనదారులు పాదాచారులు ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా పేరుకుపోయిన మురుగునీరు మట్టితో పలువురు జారిపడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి సైడు కాలువల్లో చెత్తాచెదారం తొలగించి మురుగునీరు రహదారిపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పట్టణంలో పలుప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టి బ్లీచింగ్ చల్లించాలని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యతోపాటు వికాసంలోనూ క్విస్ హైస్కూల్ ముందంజ




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక కర్నూలు రోడ్డులోని క్విస్ హై స్కూల్ విద్యార్థులు విద్యతో పాటు అన్నీ రంగాలలోనూ తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా ఆంధ్ర బెటాలియన్ 34 ఎన్‌సిసి గ్రూప్ 15 మంది విద్యార్థిని, విద్యార్థులు శిక్షణ పొందుటకై అర్హతను సాధించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఒంగో లులోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జిస్ క్విస్ కాలేజీ నందు పది రోజులపాటు జరుగునున్నది. ఈనెల 20 నుండి 29వ తేది వరకు ఈ శిక్షణ కార్యక్రమంకు విద్యార్థినీ, విద్యార్థులు (20-05-2024) తేదీ ఉదయం 9 గంటలకు హాజరు అవుతున్నారు. ఈ శిక్షణ ముగించుకొని విద్యార్థినీ, విద్యార్థులు ఎన్‌సిసి నందు గల అంశాలను చక్కగా అవగాహన చేసుకుం టారు. ఇలా అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధిని కనబరుస్తున్న క్విస్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులను ఆంధ్ర బెటాలియన్ గ్రూప్ ఎన్‌సిసి వారు అభినం దించారు. క్విస్ స్కూల్ ఛైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఛైర్మన్ గాయత్రీ దేవి, డీన్ నూతలపాటి కమలేశ్వరి, ప్రిన్సిపల్ ఆంటోనీ మేరీ, ఏవో సునీల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం అందరూ ఎన్‌సిసి విద్యార్థులను అభినందించి వారికి దిశ నిర్దేశం చేశారు.

# కోలాహలంగా ఎద్దుల బండలాగుడు పోటీలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కె.అగ్రహారం పంచాయతీ రామాపురం గ్రామంలో శ్రీపట్టాభి సీతా రామచంద్ర స్వామి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బాపట్ల జిల్లా బల్లికురవ మండలానికి చెందిన పావులూరి వీరాస్వామి చౌదరి ఎద్దుల జత ప్రథమ స్థానంలో నిలిచి రూ.50వేలు ప్రథమ బహుమతి, టంగుటూరుకు చెందిన మక్కెన కోటేశ్వరరావు ఎద్దుల జత రెండవస్థానంలో నిలిచి రూ.40వేలు ద్వితీయ బహుమతి, గిద్దలూరు మండలం కొండపేట మీనిగకాశయ్య ఎద్దులజత మూడవస్థానంలో నిలిచి రూ.30వేలు తృతీయ బహుమతి దక్కించుకోగా పావులూరి వీరాస్వామి (బల్లికురవ) మేకల వెంకట్రాముడు(బేతంచర్ల) ఎద్దులకు రూ.5వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను దాతలు నారా కుటుంబ సభ్యులు నారా పెద్దసిద్దారెడ్డి, చిన సిద్దారెడ్డి, బాలసిద్దారెడ్డి, సిద్దారెడ్డి దేవస్థానం కమిటీ పెద్దలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# లాడ్జీలు, రిసార్ట్స్, కళ్యాణ మండపాలు తనిఖీ-ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తు చర్యలలో భాగంగా మే 19 ఆదివారం రాత్రి చీరాల నియోజకవర్గం పరిధిలోని లాడ్జీలు, హొటల్‌లు, రిసార్ట్స్ లను పోలీస్ అదికారులు తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించి వాటిలో పనిచేసే సిబ్బందికి పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా అన్ని భద్రత చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగానే చీరాల నియోజకవర్గంలోని లాడ్జిలు, రిసార్ట్స్, హొటల్ లను తనిఖీ చేయడం జరిగిందని ఎవరైనా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు, తరచూ ఘర్షణలు పడే వ్యక్తులు, పాత నేరస్తులు ఉన్నారేమోనని తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. లాడ్జీలు, రిసార్ట్స్, కళ్యాణ మండపాలు నిర్వాహకులు, యజమానులు అనుమానితులకు ఆశ్రయము కల్పించకూడదని, ఎవరైనా పాత నేరస్తులు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం వున్న వారు, అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, గ్రామాలలో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు అనుమానాస్పదంగా గాని, గుంపులుగా గాని సంచరిస్తుంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు, లేదా డైల్ 100, 112 లకు కాల్ చేసి సమాచారం ఇచ్చి ఇవ్వాలని కోరారు.

# ఘనంగా ఎన్.టి.ఆర్ జన్మదిన వేడుకలు





దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కూటమి ఉమ్మడి అభ్యర్థి. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద దర్శి జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సినీ హీరో, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో పాటు ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫాన్స్, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ముండ్లమూరులో ...**

మండలంలోని శంకరాపురం గ్రామంలో జూనియర్ ఎన్.టి.ఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువత భారీ కేక్‌ను ఏర్పాటుచేశారు. రామాలయం వద్ద భారీ కేక్ ను ఏర్పాటు చేసి కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని అభిమానులు కోరారు.



# అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ





బాపట్ల మేజర్ న్యూస్ : జిల్లాలో ఎవరైనా అవాంచనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికల సమయంలో, తదనంతరం జరిగిన ఘర్షణలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం లోని వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన రామాపురం, కటారివారిపాలెం గ్రామాలలో చీరాల రూరల్ సీఐ ఎన్.సత్యనారాయణ ఆధ్వర్యంలో వేటపాలెం ఎస్.ఐ సురేష్, చీరాల రూరల్ ఎస్.ఐ శివకుమార్, స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, ఏ.పి.ఎస్.పి బలగాలతో మే 20న సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ మొత్తం 100 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ఏ.పి.ఎస్.పి బలగాలు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 4 వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు గాను ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన వివిధ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కౌంటింగ్ రోజు గాని, తదనంతరం గాని గొడవలకు, ఘర్షణలకు పాల్పడితే వారి పై చట్టప్రకారం ఎన్నికల నియమావళిని అనుసరించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అందరూ వివాదాలకు దూరంగా వుంటూ, ఇతరులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, శాంతియుతంగా వ్యవహరించాలని సూచించారు. ఏవైనా అవాంచనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం వున్నా, ఎవరైనా ఘర్షణలకు పాల్పడే అవకాశం వున్నా వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు గాని, డయల్ 100, 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీస్‌లు




దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో సోమవారం తెల్లవారు జామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పట్టణ పరిధిలోని శివ రాజ్ నగర్, సాయి నగర్ పోలీస్‌లు సోదలు నిర్వహించారు. సిఐ షమి ఉళ్ళ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ సుమన్ తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎవరు కొత్త వ్యక్తులు వస్తే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి టివి రమణమ్మ తెలిపారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో సోమవారం వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు చదివించడం, మ్యూజికల్ చైర్స్, డిబేట్ ఏర్పాటు చేయడమైందని గ్రంథాలయ అధికారిని టీవీ రమణమ్మ తెలియజేశారు.





# ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలకు 480 మంది హాజరు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోగల సెయింట్ ఆన్స్ కాలేజీలో నిర్వహించిన ఏపీ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ పీఏపీ 2024) పరీక్షలను 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించబడుతునట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జె ఎన్ టి యు కాకినాడ వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్( 2024) టిసిఎస్ ఐయాన్ సెంటర్ నందు నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ, సోమవారం ఉదయం 241 మంది, సాయంత్రం 245 మంది మొత్తం 486 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరైనట్లుగా తెలిపారు.

## వాహన తనిఖీలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణ సమీపంలోని ఒంగోలు కర్నూలు హైవేపై సోమవారం బేస్తవారిపేట ఎస్సై నర్సింహారావు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా నిబంధనలు పాటించకుండా సరైన వాహన సంబంధిత ధ్రువపత్రాలు లేని వాహనదారులకు ఎస్ఐ నరసింహారావు జరిమానా విధించారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహన సంబంధిత ధ్రువపత్రాలు దగ్గర ఉంచుకోవాలని అలానే మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఎస్ఐ నరసింహారావు వాహన దారులకు సూచించారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు
### సెబ్ సిఐ సుందర రామయ్య

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకలేరు, గుండ్లకమ్మ నది పరివాహక ప్రదేశాలు నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు అని దర్శి సెబ్ సిఐ సుందర రామయ్య తెలిపారు. ముండ్లమూరు పసుపుగళ్ళు, తమ్మలూరు, వేముల బండ, జమ్మల మడక, మారెళ్ల, పోలవరం, కంభంపాడు గ్రామాలలోని ఇసుక రీచ్‌లను అధికారులు పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ జె.మధు బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇసుక ఎవ్వరైనా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదే శాలు జారీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

**NAME CHANGE**

I, CHUNDURI RAMBABU S/o. Siva Prasad residing at 3-5, Returu Village, Kakumanu Mandal, Guntur District, Andhra Pradesh, India. Changed my name from CHUNDURI RAMBABU (Old Name) to CHUNDURU RAMBABU (New Name). henceforth I will be called as CHUNDURU RAMBABU (New Name) for all purposes.

**NAME CHANGE**

I, TIRUMALARAJU V SAILAJA (Old Name) W/o. late MANTHENA HARI CHANDRA RAJU, resident of Karlapalem Village & Mandal, Bapatla District, Andhra Pradesh. Changed my name from TIRUMALARAJU V SAILAJA (Old Name) to MANTHENA SAILAJA (New Name). Hence forth I will be called as MANTHENA SAILAJA (New Name) for all purposes.

## అనుమానితుల వివరాలందజేయండి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రిసార్ట్స్‌తో పాటు లాడ్జీలు మరియు హోటళ్ళలో అనుమానంగా తారచపడిన వారి వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం అంద జేజేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పట్టణ పరిదిలో ఉన్న లాడ్జీలను, హోటళ్ళను, రిసార్ట్‌లను పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అనుమానితులకు లాడ్జీల మరియు రిసార్ట్‌ల నిర్వాహకులు ఆశ్రమం కల్పించకూడదని సూచించారు. అనుమాన స్పదంగా ఎవరైనా సంచరిస్తున్న, పాత నేరస్థులు ఎవరితోనైనా గొడవ పడుతున్నా, గుంపులు, గుంపులు గా ఎవరైనా నిలబడిన స్థానికులు వెంటనే 100 లేదా 112కు సమాచారం ఇవ్వాలన్నారు.



## పుట్టిన రోజున అన్నదానానికి ఆర్థిక సాయం

చీరాల, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ సభ్యులైన ఇస్తర్ల సుభాషిణి మరియు కొమ్మూరి వీరాంజనేయులు పుట్టిన రోజు సందర్భంగా అన్నదానానికి ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమని రోటరీ క్లబ్ ప్రతినిధులు కొనియాడారు. స్థానిక రోటరీ సామాజిక భవనంలో సోమవారం ఇస్తర్ల సుభాషిణి, హెచ్ఎం కొమ్మూరి వీరాంజ నేయులు పుట్టిన రోజున పేద విద్యార్థులకు, ఏరియా హాస్పటల్‌లో అన్నదానం నిమిత్తం తమ వంతు ఆర్థిక సాయం అందజేసి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భం గా ఇస్తర్ల సుభాషిణి ఎస్ఎంఎల్ జూనియర్ కళాశాలలో గ్రూప్-2 మెయిన్స్ శిక్షణ పొందుతున్న విద్యార్థుల అన్నదానానికి పి జయశీలరావుకు రూ. 5వేలు అందజేశారు. అదే విధంగా ప్రధానోపాధ్యాయుడు కొమ్మూరి వీరాంజనేయులు ప్రతి రోజు ప్రభుత్వ హాస్పటల్‌లో గర్భిణీలకు, బాలింతలకు నిత్యం అన్నదానం నిర్వహిస్తున్న వూరా మస్తాన్ రావు అండ్ శివరాజకుమారి ట్రస్టు వారికి రూ. 2.500/-, మజ్జిగ చలివేంద్రానికి రూ. 2,500/- ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, మామిడాల శ్రీనివాసరావు, సుభాషిణి, వీరాంజనేయులు, మస్తాన్‌రావు, జగన్మోహనరావు, బధిరీనాథ్, ఎంవీ రామారావు, మురళీకృష్ణ, దేగల తిరుపతిరావు, డాక్టర్ ఐ బాబురావు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి జేఏసీ పట్టణ కోఆర్డినేటర్ గా రాజారెడ్డి

పొదిలి, మేజర్ న్యూస్ : రెడ్డి జేఏసీ పట్టణ కోఆర్డినేటర్ గా మండలంలోని మాదాలవారి పాలెం గ్రామానికి చెందిన అనీకాళ్ళ రాజారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో రెడ్డి జేఏసీ పట్టణ కోఆర్డినేటర్ గా సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఎన్నటికీ ఒమ్ము చేయనని చెప్పారు. తనకు పదవి వచ్చినందుకు సహకరించిన మండల, పట్టణ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.



## ఘనంగా ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని నందమూరి అభిమానులు ఆధ్వర్యంలో స్థానిక బిసి సంఘం కార్యాలయంలో జూనియర్ ఎన్.టి.ఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. లడ్డు, మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం అద్దంకి రోడ్డు లో ఉంటున్న బల్లి పల్లి అ న ం త ౕ వ ు ్మ అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకొని ఆమె ఇంటి వద్దకు వెళ్లి ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నందమూరి అభిమాన సంఘం నాయకులు ధరణి కోట పిచ్చయ్య, షేక్ ముజీర్ బాషా, అడపాల భూపాతి నాయుడు, ఎస్‌డి మొహిద్దీన్, ధరణి కోట రామ యోగి శ్రీను, ఆచంట శివరామ కృష్ణ, కారుమంచి బాల ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు

కందుకూరు,మేజర్‌న్యూస్: ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాఘవ దాస్ ప్రభు జి తెలిపారు. కందుకూరు శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో సోమవారం రాఘవదాసు ప్రభు జి ఆధ్వర్యంలో శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాఘవ దాసు ప్రభుజి మాట్లాడుతూ శ్రీల భక్త సిద్ధాంత సరస్వతీ గోస్వామి ప్రభుపాదుల వారి 150వ జయంతి వార్షికోత్సవ సందర్భంగా కందుకూరు పట్టణంలో శ్రీ నరసింహ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 22వ తేదీ బుధవారం ఉదయం ఏడు గంటలకు జనార్ధన స్వామి ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామి గర్భగుడిలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి అభిషేకం, నైవేద్యం కన్నుల పండుగ నిర్వహిస్తున్నట్ల తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు శ్రీ నరసింహ స్వామి వారికి సుగంధ తైలాభిషేకం పంచామృతాభిషేకం పలాభిషేకం పుష్పాభిషేకం దివ్య మంత్రోచ్చారణ కీర్తనల మధ్య జరుగునని తెలిపారు. 23వ తేదీ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు వైశాఖ పౌర్ణమి రోజున శ్రీ నరసింహ స్వామి వారి శోభాయాత్ర ఇస్కాన్ వారిచే నగర సంకీర్తన శ్రీ వాసవి కళ్యాణ మండపము నుండి జనార్ధన స్వామి ఆలయం వరకు శోభాయాత్ర జరుగునని సాయంత్రం ఐదు గంటల 30 నిమిషములకు శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో శ్రీ నరసింహ హెూమం సుదర్శన హెూమం ఇస్కాన్ వేద పండితుల చేత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ



అర్చకులు అనంతస్వామి, శ్రీ వినాయక స్వామి ఆలయం ప్రెసిడెంట్ బొగ్గవరపు సత్యనారాయణ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రెసిడెంట్ కొత్త వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, టీటీడీ మల్లయ్య, సెల్ వరల్డ్ రవి, విప్పగుంట శ్రీనిధి తదితరలు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిన ఉభయ దాతలు, ఈ కార్యక్రమానికి సహకరించేవారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను. (తుమ్మపూడి రవి)9490297310, మురారి శెట్టి వెంకటేష్ 9848014229, తడవర్తి జానీ 8155878344.

## బడి బయట పిల్లలలో విద్యా చైతన్యం రావాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: బడి మానివేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించడానికి వారికి చైతన్య పాటు,చదువు పట్ల ప్రాధాన్యతను, చదువు విలువ గురించి తల్లిదండ్రులకు, పిల్లలకు చైతన్య కలిగించటం సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉన్నదని తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారి జి.సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు అందిస్తున్న అనేక పథకా లు విద్యార్థి విద్యార్థులు ఆయా స్థాయిలలో బట్టి వారికి కావలసినటువంటి సౌకర్యాలు అందుపుచ్చుకొని చదువుకు దూరం కాకుండా ఉండాలని ఆయన తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారి ఆధ్వర్యంలో విద్యా చైతన్య ప్రచారోద్యమంలో భాగంగా తాళ్లూరు గ్రామంలోని పాములకాలనీ నందు విద్యకు దూరమైన బాల, బాలికలను గుర్తించి బడి బయట కాకుండా బడిలో చేర్పించుట కొరకు ఈ విద్యా చైతన్య ప్రచార ఉద్యమం నిర్వహించడం జరిగినది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్య హక్కుచట్టం ద్వారా 14 సంవత్సరాల లోపు పిల్లల కు తప్పని సరిగా విద్యను అందిస్తుందని ఆయన తెలియజేశారు. డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకట్రావు మాట్లాడుతూ అందరికీ చదువుకునే హక్కు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం వెనుకబడిన బలహీనతల పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో కూడా 20 శాతం రిజర్వేషన్లు వసతి సౌకర్యాలు ఉచిత విద్యతో కూడిన సంక్షేమ హాస్టల్స్‌లలో ప్రవేశం ప్రభుత్వం వసతులు కల్పిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద నాగులూరి దావీదు, నాగులూరి స్వామియేలు, వినోద్, యెహెూషువ, గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జూ. ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని మడనూరు గ్రామం స్వర్ణాంధ్రపాలెంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని మడనూరు గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మడనూరు స్వర్ణాంధ్రపాలెం నందు ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన భారీ జన్మదిన కేకును ప్రకాశం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని కట్ చేసి జూనియర్ ఎన్టీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా నెంబర్ వన్ హీరోగా జూనియర్ ఎన్టీఆర్ ఎదగాలని వారి ఆకాంక్షించారు. ఎన్టీఆర్ అభిమానులుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.





## సరైన పత్రాలు లేని 17 మోటార్ సైకిల్స్ సీజ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో సోమవారం తెల్లవారుజామున మార్కాపురం పట్టణ పరిధిలోని ఏకలవ్య నగర్ నందు మార్కాపురం సిఐ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ, రూరల్ ఎస్సై సిబ్బంది కార్డినల్ సెర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని 17 మోటార్ సైకిల్‌లను సీజ్ చేసి ఎంవిఐకి అప్పగించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి మహిళకు ఘన నివాళి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గన్నవరంకి చెందిన టీడీపీ మహిళా కార్యకర్త వేమవరపు మరియమ్మ మొన్న రాత్రి బుచ్చిరెడ్డిపాలెం వద్ద జరిగిన బస్ యాక్సిడెంట్‌లో మరణించడం జరిగింది. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలియడంతో వారి స్వగ్రామం వెళ్లి ఆమె పార్థివ దేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి పార్టీ ఎన్డీయే అభ్యర్థి డా ఉగ్ర అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, వెలిగండ్ల ఎంపిటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వర్లు రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు రావి గురుస్వామి, ముక్కు వెంకటేశ్వర్లు రెడ్డి, వీరానారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిజెని కలసిన డాక్టర్ గొట్టిపాటి



దర్శి, మేజర్‌న్యూస్: సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి నూతల పాటి వెంకట రమణను దర్శి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు. నరసరావుపేటలో ఇంటర్ నేషనల్ ఢిల్లీ



పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జస్టిస్ ఎన్వి రమణ పాల్గొన్నారు. ఆయనను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## శిక్షణ తరగతులను పరిశీలన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్ నందు 2వ విడత సీబీఎస్ఈ పాఠశాలల గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రముల శిక్షణా తరగతులను ఉప విద్యాశాఖాధికారి ఎం.వి.వి ప్రసాద్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా



విద్యాశాఖాధికారి పి.వి.జి రామారావు శిక్షణా తరగతులను పరిశీలించి మాట్లాడుతూ రెండో విడత శిక్షణ తరగతులకు గైర్హాజరు అయిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో తగిన మెరుగైన శిక్షణ పొంది విద్యార్థులకు మెరుగైన అభ్యసనమును అందించాలని సూచించారు. సి.బి.ఎస్.ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను గ్లోబల్ స్టూడెంట్‌గా తయారు చేయాలని ఉప విద్యా శాఖాధికారి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కానుక సంబంధించిన రూములను పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, శ్రీదీప్, శారద, శాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వీస్ ఓట్లను భద్రపరచిన ఎన్నికల సిబ్బంది

కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం సర్వీస్ ఓట్లను స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందుఎన్నికల అధికారులు మరియు



చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ సమక్షంలో భద్రపరచడం జరిగినది.నియోజకవర్గంలో 66 సర్వీస్ ఓట్లు నమోదు కాక ఇప్పటికే 23 ఓట్లు మాత్రమే పోస్టల్ ద్వారా ఎన్నికల అధికారులకు అందినవి వాటిని స్ట్రాంగ్ రూమ్ నందు భద్రపరచడం జరిగినది.మిగిలిన ఓట్లకు జూన్ 4 ఉదయం 8 గంటల వరకు అవకాశం ఉన్నట్లు ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు తెలియజేశారు.

# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

### - సిఐ రామానాయక్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని అల్లర్లు సృష్టిస్తే కఠినచర్యలు తీసుకుంటామని పామూరు సిఐ రామానాయక్ అన్నారు సోమవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో ఉండాలని రెచ్చగొట్టే విధంగా మాట్లాడరాదని అదేవిధంగా గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండలంలో ప్రజలు వివాదాల ఘర్షణలకు తావులేకుండా శాంతిభద్రతలకు సహకరించాలని రాజకీయ నాయకులు పార్టీలకు సంభందించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయరాదని ప్రజలు సోదరభావంతో



శాంతియుతంగా కలిసిమెలిసి సమన్వయంగా ఉండి చట్టాలను గౌరవించి పోలీసుశాఖకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రామానాయక్, యస్ఐ ప్రేమ్ కుమార్, సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సిఐ సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంకు గిద్దలూరు పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ అవగాహన



సమావేశంలో సిఐ వీర సోమయ్య మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతలకు విఘాతం లేకుండా సహకరించిన రాజకీయ పార్టీల నాయకులకు అభినందించారు. అలాగే రాబోయే ఎన్నికల కౌంటింగ్ రోజు, అంత వరకు ఎటువంటి శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు.

## గ్రంథాలయంలో క్విజ్ పోటీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పిల్లలతో నీతి కథలు, క్యారమ్స్ చేపించిన అనంతరం వారిలో మేధాశక్తిని వెలికితీసే క్రమంలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. సింగరాయకొండ గ్రామంలో ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తున్న చిరుతోటి.నరేంద్ర కుమార్ విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. విద్యార్థులను గ్రంథాలయానికి పంపిస్తున్న వారి తల్లిదండ్రులకు గ్రంథ పాలకుడు అభినందనలు తెలిపారు.

## పిల్లలకు ఐద్వా సమ్మర్ క్యాంప్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సమ్మర్



క్యాంపును స్థానిక సుందరయ్య భవన్లో సోమవారం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం పిల్లలకు సమ్మర్ క్యాంపును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ప్రారంభం రోజున విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంపు కార్యక్రమం ఐదు రోజులపాటు నిర్వహిస్తామని ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి తెలిపారు. సమ్మర్ క్యాంపుని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కోదాటి. కోటేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు కుంచాల బుజ్జి విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయంలో ప్రకాశం పంతులు వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయంలో సోమవారం 54 మంది పిల్లలు హాజరయ్యారు. సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతిని ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది సంపూర్ణమ్మ, డి.సందీప్, పి.ఇమ్మానుయేలు, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, రిటైర్డు ప్రిన్సిపాల్ నరసింహం, సీహెచ్ సుధాకరరావు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ షిరిడీ సాయిరాం, కంప్యూటర్ సైన్స్ ట్రైనర్ అశోక్ కుమార్, సిఐటియూ జిల్లా నాయకుడు చీకటి శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త ఆంజనేయులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షపై రైతులకు అవగాహన సదస్సు

కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మాచవరం,మోపాడు గ్రామాలలో భూసార పరిరక్షణకై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగినది. ఏఓ మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్ సీజన్లో ముందు జాగ్రత్తగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి భూసారాన్ని పెంపొందించాలని సూచించారు, పచ్చిరొట్ట విత్తనాలు అయిన పిల్లిపెసర,జనుము , జీలుగ



పైర్లను పూత దశలో భూమిలో కలియదున్నడం వలన భూమిలో కర్బన శాతం వృద్ధి చెంది స్థూల సూక్ష్మ పోషకాలు మరియు తేమ శాతం అభివృద్ధి చెంది,భూసారం పెరుగుతుంది అని తెలియజేసారు. ప్రస్తుతం వ్యవసాయశాఖ ద్వారా 50 శాతం రాయితీతో పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో వున్నాయని జనుము పూర్తి ఖరీదు రూ 88రూపాయలు,సబ్సిడీ పోను రూ 44, పిల్లిపెసర పూర్తి ఖరీదు 134 సబ్సిడీపోను రూ 67. జీలుగ పూర్తి ఖరీదు రూ 88 సబ్సిడీ పోను రూ 44 ఒక కేజీ విత్తనానికి రైతులు చెల్లించాలని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా పేర్లు నమోదు చేసుకొని,డబ్బులు చెల్లించి పొందవచ్చునని అలాగే కందుకూరు మండలానికి జనుము 151 క్వింటలూ, పిల్లిపెసర 34 క్వింటాళ్ళ ,మంజూరు అయ్యాయని ,మండల వ్యవసాయాధికారి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాచవరం,మోపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు రోని రెచల్, రమణయ్య రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి

అద్దంకి, మేజర్ న్యూస్: టంగుటూరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతి కార్యక్రమాన్ని అద్దంకి పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రకాశం మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టంగుటూరి ప్రకాశం పంతులు ముని మనవరాలు సుభాషిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బంగ్లా రోడ్డు నందు గల ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అనంతరం వాసవి నగర్ లోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు జరిగిన కార్యక్రమంలో 10వ తరగతిలో 550 మార్కులకు పైగా సాధించిన అద్దంకి మండలంలోని 143 మంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది.ఊటుకూరి కృష్ణ సుభాన్, రావూరి రంగయ్యల సౌజన్యంతో 31 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం కూడా జరిగింది.సృజన, రోటరీక్లబ్ తదితర సంస్థల సభ్యులు పాల్గొన్నారు.పదవ తరగతిలో ప్రతిభ కనపరచిన 143 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రకాశం మిత్రమండలి మంచి గ్రంథాలను బహూకరించింది. వీరవల్లి సుబ్బారావు జ్యోతి ప్రజ్వలన చేయడంతో కార్యక్రమం ప్రారంభమయింది. డా.యు.దేవపాలన, అన్నమనేని వెంకట్రావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, డి.వి.యం.సత్యనారాయణ, శ్రీ ఆర్.రాఘవరెడ్డి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. జీవితాన్ని ఆనందంగా మలచుకోవలసిన నైపుణ్యాన్ని అందివ్వచ్చుకోవాలన్నారం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలపైన వత్తిడి పెంచకూడదని, వారి ప్రతిభ సహజంగా పెంపొందేలా తోడ్పడాలని అన్నారు.సంకా సుబ్రహ్మణ్యం(బాబు) సౌజన్యంతో విద్యార్థులకోసం భారతీయ మహిళామణుల జీవితచరిత్రలను, సృజన కవిమిత్రుల కవితలను గాడేపల్లి దివాకరదత్ గ్రంథస్థం చేశారు. ఈ గ్రంథాన్నీ, మన ప్రకాశం గ్రంథాన్ని బహుమతులందుకొన్న పిల్లలందరికీ ఇచ్చారు. నగదు పురసరం అందుకున్న వారిలో కె.జాహ్నవి (హోలీ ఫైత్),నాగలక్ష్మి శృతి (భాష్యం),ఎన్.నిహిత (శ్రీచైతన్య), బి.యశస్విని (శ్రీచైతన్య), బి.సాయి సంహిత (హోలీ ఫైత్),ఎస్.వెంకట పార్ధసాయి (తిమ్మాయపాలెం జెడ్.పి.హైస్కూల్), అరవింద బాబు (ధేనువకొండ జెడ్.పి.హైస్కూల్), జి.పూజితాంజలి( శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల పాఠశాల), ఎస్.వెంకట హేమలత( తిమ్మాయపాలెం జెడ్.పి.హైస్కూల్), పి.వెన్నెల( తిమ్మాయపాలెం జెడ్.పి.హైస్కూల్) విద్యార్థులు ఉన్నారు.ఇలపావులూరి శేషతల్పశాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాడేపల్లి దివాకర దత్, శ్రీమతి పాలపర్తి జ్యోతిష్మతి, షేక్ మహమ్మద్ రఫీ సభా నిర్వహణకు తోడ్పాటు అందించారు.ప్రకాశం మిత్రమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బోయిన మాలకొండయ్య దశదినఖర్మలో నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖులు విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి బోయిన



మాలకొండయ్య దశదిన ఖర్మ వేడుకల్లో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వివిధపార్టీలకు చెందిన నాయకులు అభిమానులు పాల్గొని మాలకొండయ్య చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థి వివరాలు నమోదు చేసుకోవాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా 1వ తేదీ నుండి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తింపు, నమోదు కార్యక్రమాన్ని 40 రోజుల



పాటు భవితా కేంద్రాల్లో పని చేస్తున్న సహిత విద్యా రిసోర్స్ పర్సన్స్ గుర్తించి వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా సహిత విద్యా ఇంచార్జి జిల్లా కోఆర్డినేటర్ యం.రమేష్ అన్నారు. స్థానిక జి.యల్.



పురంలో దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యా శాఖాధికారులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా రిసోర్స్ పర్సన్‌లు ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరారు. అదేవిధంగా విద్యా కానుక స్టోరేజ్ పాయింట్‌ను పరిశీలించారు. సి.ఆర్.పి.లతో నిష్ఠ 3.0, 4.0 కోర్సుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.ఈ.ఓ కె.శివాజీ, యం.ఐ.యస్, సహిత విద్యా రిసోర్స్ పర్సన్స్, సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్‌గా రఘురాం బాధ్యతలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్‌గా మహేశ్వరం రఘురాం సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈయన కడప కేంద్ర కార్యాలయం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ రీజినల్ మేనేజర్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ ప్రసాదు కడప జిల్లా రీజినల్ మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు. నూతన ఆర్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఏపీజీబీ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ సిబ్బంది శాయుశక్తుల కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా తమ శాఖలు గ్రామీణ ప్రాంతాలలో చిన్న సన్న కారు రైతులకు, చిరు వ్యాపారులకు, సామాన్య పేద రైతులకు బాసటగా నిలుస్తూ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. నూతన రీజినల్ మేనేజర్‌గా బాధ్యతలను చేపట్టిన సందర్భంగా మహేశ్వరం రఘురాంకు కార్యాలయం సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.



## ఆదర్శ నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలో సోమవారం స్థానిక గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతిని గ్రంథపాలకుడు జి.రామాంజి నాయక్, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర



కార్యదర్శి గొట్టిముక్కల నాసరయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజకీయవేత్త మరియు స్వాతంత్ర్య సమర యోధుడు ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యారని,1940 - 50 దశాబ్దాలలో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తులలో ప్రకాశం ఒకడు, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించి, మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ కెదురుగా గుండె నుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినాడని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## అనుమతి లేని ఇసుక తవ్వకాలను నియంత్రించాలి

**- గుండ్లకమ్మ నది పరిసరాలను పరిశీలించిన జేసీ, ఆర్డీవో**

అద్దంకి, మేజర్ న్యూస్: అనుమతులు లేని ఇసుక తవ్వకాలను నియంత్రించాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు. మండలంలోని రామాయపాలెం, తిమ్మాయపాలెం, మణికేశ్వరం గ్రామాల సమీపంలోని గుండ్లకమ్మ నదిలో అనుమతులు లేకుండా జరుగుతున్న ఇసుక తవ్వకాలను చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, తహసీల్దార్ మహబూబ్ సుభాని, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం పరిశీలించారు. గుండ్లకమ్మ వంతెన సమీపంలో రాత్రి వేళలో జరుగుతున్న తవ్వకాలు వీటికి సంబంధించిన ఇసుక నిల్వాలు జల్లెడ వంటి వాటిని అధికారుల బృందం స్వయంగా పరిశీలించారు అనంతరం వంతెన పైనుంచి బ్రిడ్జికి రెండోవైపు తవ్వకాలను కూడా స్వయంగా పరిశీలించారు. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నప్పటికీ స్థానిక అధికారులు ఏం చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే రెవెన్యూ పోలీస్ సబ్బు నీటిపారుదల అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డికి సూచించారు. ఇసుక అవసరాలను నెరవేర్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశంపై జేసీ సీహెచ్ శ్రీధర్ విచారణ చేశారు. గుండ్లకమ్మ నదిలో రామాయపాలెం గ్రామపంచాయతీ అధీనంలోని భూమిలో తవ్వకాలకు 1.10 ఎకరాలను గుర్తించి అనుమతి కోసం ప్రతిపాదనలు పంపారని మైనింగ్ అధికారులు వెల్లడించారు. ఇక్కడి ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వని కారణంగా ఇసుక నిల్వాలు మెండుగా ఉన్న ప్రాంతాల నుంచి తవ్వకాలకు అనుమతి ఇచ్చేలా చూడాలని కూడా జేసీ సూచించారు. అనంతరం అద్దంకి మండలం మణికేశ్వరం, కొరిశపాడు మండలం అనమనమూరు ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు జరిగే ప్రదేశాలను పరిశీలిస్తామని జేసీ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇసుక తవ్వకాలు జరిపిన ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు జే సీ తెలియజేశారు.

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

అద్దంకి, మేజర్ న్యూస్: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని విద్యార్థి దశ నుంచి గ్రంథాలయాలను సద్వినియోగ పరచుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథపాలకుడు సుగుణ రావు అన్నారు. స్థానిక



గ్రంథాలయ శాఖ కార్యాలయం వద్ద వేసవి విజ్ఞాన శిబిరం ఐదవ రాజు కొనసాగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన జీవిత చరిత్ర గురించి ప్రకాశం ఎయిడెడ్ పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ మోహన్ వివరించారు. కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ కత్తి బాల కోటేశ్వరరావు, విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ నేర్పించినారు. డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## బాటిళ్లు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్ విక్రయించరాదు

**- పెట్రోల్ బంక్‌లకు పోలీసు అధికారులు హెచ్చరిక**

మార్టూరు, మేజర్‌న్యూస్: పెట్రోల్ బంకుల యజమానులకు పోలీస్ అధికారులు బాటిళ్లు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్ విక్రయించరాదని మార్టూరు పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు 13న జరిగిన ఎలక్షన్‌లో జరిగిన హింసాకాండ నేపథ్యంలో జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ జరుగుతున్నందున హింసకు తావు లేకుండా ముందస్తు చర్యలుగా పెట్రోలు, డీజిల్ వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తూ, విడిగా విక్రయించ కూడదు అంటూ పెట్రోలు బంకులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఎలక్షన్ కమిషన్ ఉన్నత అధికారుల ఆదేశాలు వచ్చేంతవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని మార్టూరు సీఐ తెలియజేశారు.

## మండలంలో కార్డెన్ సెర్చ్: సీఐ



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అర్బన్ కాలనీలో సిఐ రామకోటయ్య ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహి ం చారు. సరైన పత్రాలు లేని 23 ద్విచక్రవాహనాలు స్వాధీ నం చేసు కొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ ఎలక్షన్ కౌంటింగ్ దగ్గర పడు తున్నా తరుణ ంలో ఎలాంటి అవాంచనీయ సంఘట న లు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు, కంభం ఎస్సై పులి రాజేష్, అర్ధవీడు ఎస్సై అనిత, మూడు మండలాల సిబ్బ ంది పాల్గొన్నారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,98,432లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 2,98,432 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజాటికెట్లు ద్వారా 1,07,800 లడ్డుప్రసాదాలు అమ్మకంద్వారా 29,450 శాశ్వత అన్నదాన పథకానికి 86,182 దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 75,000 రూపాయలు వచ్చినట్లు మహాప్రాకారం నిర్మాణానికి వెలిగండ్ల మండలం వెదుళ్ళచెరువు వాస్తవ్యులు కీ.శే పంగా నాగయ్య, నాగమ్మ కుమారుడు నారాయణ, శ్రీదేవి దంపతులు రూ.75వేలు ఆన్లైన్ ద్వారా జమచేసినట్లు అదేవిధంగా శాశ్వత అన్నదాన పథకానికి పామూరు మండలం తిరగలదిన్నె వాస్తవ్యులు ఒంటేరు నాగార్జున గంగమ్మ దంపతులు రూ.25,116లు అందజేసినట్లు ఇఓ నరసింహాబాబు తెలిపారు.

## యువతకు క్రికెట్ కిట్ అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేరలి గ్రామం తూర్పు యాదవపాలెంకి చెందిన యువకులకు పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. పేరలి బాలకృష్ణ మూర్తి సహాయ సహకారంతో ట్రస్ట్ కో ఆర్డినేటర్ పేరలి శ్రీనివాస రావు గేరా ఏసుబాబు గారి చేతుల మీదుగా క్రికెట్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగిత విజయరాజు, వడ్లమూడి మల్లిఖార్జున్, మద్ధిబోయన బుల్లియ్య,మద్ధిబోయన చిట్టి బాబు, మద్ధిబోయన మల్లియ్య, మద్ధిబోయన శేషయ్య, గవిని శ్రీను,షేక్ సుభాని, జోగి పసి, మరియు యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పవన్ రెడ్డికి సన్మానం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: ప్రముఖ ఆక్వా వ్యాపారి అక్కల రమణా రెడ్డి,అరుణ దంపతుల కుమారుడు అక్కల పవన్ రెడ్డి జేఈఈ మెయిన్స్ లో ప్రతిభ కనిపించిన నేపథ్యంలో కర్లపాలెం రెడ్డి సేవా మిత్ర అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు నంగు గోవర్ధన్ రెడ్డి,ఎం వి రాజుపాలెం జడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పిట్టు విజయ భాస్కర్ రెడ్డి, ఆట్ల హరిబాబు రెడ్డి,సమ్మెటవారి పాలెం గ్రామ సర్పంచ్ పిట్టు నాగంజనేయ రెడ్డి , న్యాయవాది పిట్ల శ్రీనివాస రెడ్డి,ఆట్ల శ్రీనివాస(బైరాగి) రెడ్డి, పయనం శ్రీనివాస రెడ్డి,ఆట్ల బాల శంకర్ రెడ్డి తదితర పెద్దలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# తూర్పు సత్రం భూములు పై న్యాయపోరాటానికి సిద్ధమైన బాపట్ల కాపులు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: సమాచార హక్కు చట్టం వర్తించని దేవాదాయ శాఖ కు మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఎలక్షన్ కోడ్ కూడా వర్తించదని ప్రజలకు తెలియపరుస్తున్న నూతన ఐఓసీఎల్ దేవాదాయ శాఖ అగ్రిమెంట్. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న జీవోలు జారీ చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. హద్దురాళ్ళు నిర్మిస్తున్న అధికారులు ఐఓసీఎల్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి నాయకులతో లాలూచీపడి తక్కువ ధరకే దేవాదాయ శాఖ భూములను ఆక్రమిస్తున్న వైనం. మరి ముఖ్యంగా బాపట్ల పట్టణంలో పేరం గరుడాచలం నాయుడు అనే ప్రజా సేవకుడు తన యావదాస్తిని బాపట్ల ప్రాంత పేద ప్రజలకు చెందాలని 100 ఎకరాల భూమిని దానం చేసి దాని నుండి వచ్చే ఆదాయంతో పేదలకు విద్యాభ్యాసం, ఆర్థిక తోడ్పడు, బాపట్ల ప్రాంత ప్రజలకు నివాస స్థలం లేని వారు స్వర్గస్తులైన సమయంలో కర్మకాండలు నిర్వహించుకొనుటకు వితంతువులు నిద్ర చేసేందుకు, దారిని పోయే బాటసారులు సేద తీరటానికి నివాసం ఏర్పాటు. ఇలా అనేక రకాలుగా తన యావదాస్తిని ప్రజలకు దానం చేయడం జరిగిందన్నారు. పేరం గరుడా చలం నాయుడు ఆశయాలకు తూట్లు పొడుస్తున్న ఎండోమెంట్ వ్యవస్థ.పేరం గరుడా చలం నాయుడు మొత్తం 100 ఎకరాల భూమిని పేదవారి సౌకర్యార్థం దానం చేయడం జరిగింది. దానిలో బాపట్ల పట్టణం తూర్పు సత్రం స్థలం 22 ఎకరాల 15 సెంట్లు ఉంది.దానిలో 7 ఎకరాల 39 సెంట్లు అన్యాకాంతంగా ఆక్యుపేషన్ చేసిన వారికి మినిమం ఎంత అని ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.అలాగే 4 ఎకరాలు ఏపీఎస్ఆర్టీసీకి, ఒక ఎకరం టిటిడి కళ్యాణ మండపంకు , 3 ఎకరాల 31 సెంట్లు ఆర్టిసి ఎంప్లాయిస్ కి ఇవ్వడం జరిగింది. ఒక ఎకరం ఎంకరేజ్మెంట్ లో ఉన్నది. ప్రస్తుతం ఇప్పుడు ఉన్న 5 ఎకరాల 50 సెంట్లు ఉంది.దీనిలో 0.78 సెంట్లు ఈనెల 7.5.2024న ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు ఐఓసీ కంపెనీకి 11 సంవత్సరాలు లీజుకు నెలకి 46 వేల రూపాయలు అద్దెతో ప్రతి మూడు సంవత్సరాలకి 30% అద్దె పెంచే విధంగా, ఐదు లక్షల రూపాయలు డిపాజిట్, ఒక సంవత్సరం అద్దె ముందుగా చెల్లించాలని నిర్ణయించడమైనది అని ఈవో డి వెంకటేశ్వర్లు తెలిపారు. కాపు సేవా సంఘం, తూర్పు సత్రం పరిరక్షణ కమిటీ వారు నాకు ఒక విన్నత పత్రాన్ని ఇవ్వడం జరిగింది.పేరం గరుడా చలం నాయుడు తూర్పు సత్రం కులమ తాలకు అతీతంగా పేదల కోసం, వితంతువులు కోసం, పిండ ప్రదానాలు, కర్మకాండలు చేసుకొనుటకు బాటసారులు స్వేద తీరుటకు ఈ స్థలమును ఉపయోగించాలి అంతేకానీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం ఆయన ఆశయానికి తూట్లు పొడిచినట్టే అని వారు అన్నారు.ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు లీజును రద్దుచేసి గురుడా చలం నాయుడు ఆశయాలను కొనసాగించాలని. వారు ఇచ్చినటువంటి వినతిపత్రం సంబంధిత పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని కాపు నాయకులు ఈవో డి వెంకటేశ్వర్లను కోరడమైనది. వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి దీనిపై నివేదిక తయారు చేసి నాపై అధికారులకు తెలియపరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాస్, మాజీ కాపు సంఘం అధ్యక్షులు పర్వత రెడ్డి భాస్కరరావు, బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెన్నకోట సత్యప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిట్టా ప్రమీల రాణి, వెంకటప్పయ్య, తోట బాబి, అనిల్, సురేష్, ఆదిశేషు, గిరిజరాణి తదితరులు పాల్గొన్నారు.


## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ సభ్యత్వం పొందిన యన్నం సురేష్



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన నంది అవార్డు గ్రహీత,సీఎం న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ యన్నం సురేష్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ సభ్యత్వం రేపల్లెలోని హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ కార్యాలయంలోసోమవారం నేషనల్ కోఆర్డినేటర్.పిన్ని సాంబశివరావు ఆధ్వర్యంలో సభ్యత్వం పొందారు.ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ నేషనల్ వైస్ చైర్మన్ ఎన్ చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ స్థాపించబడి హ్యూమన్ రైట్స్ డే గా ప్రకటించారని అన్నారు.నేషనల్ కోఆర్డినేటర్.పిన్ని సాంబశివరావు మాట్లాడుతూ ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తి స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించారని,హార్టికల్ 14 ప్రకారం అందరూ సమానులే అని ఆర్టికల్ 19 ప్రకారం వెట్టిచాకిరి చేయించరాదని,ఉచిత వైద్యం పొందే హక్కుఉందని, ముద్దాయిలకు సంకెళు వేయరాదని,ముద్దాయిలను లాకప్ లో పెట్టి హింసించరాదని, ముద్దాయిలను గం 24 లలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచా లని,ఇలా అనేక రకాలుగా మానవుడు స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించిందని ఆయన అన్నారు.అదేవిధంగా తమ తమ సమస్యల కోసం గతంలో కాకుండా మనకు దగ్గరలోనే కర్నూలు లో హ్యూమన్ రైట్స్ కోర్టు అన్ని వసతులతో అందుబాటులో ఉన్నద ని మానవ హక్కులకు భంగం కలిగించినట్లయితే కర్నూల్లో ఉన్నటువంటి హ్యూమన్ రైట్స్ కోర్టును ఆశ్రయిం చవచ్చు నని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ నరసింహారావు డి నాగేశ్వరరావు,కే సుమంత్ పెనుమాల ప్రభాకర్,సిహెచ్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ 41వ పుట్టినరోజు వేడుకలు






భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ తెలుగు చలనచిత్ర కథానాయకుడు యంగ్ టైగర్ జూనియర్ నందమూరి తారక రామారావు 41వ పుట్టినరోజు వేడుకలు మండల సమీప గ్రామమైన తిప్పలకట్టలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త,తెలుగుదేశం పార్టీ నాయకులు వేములపల్లి రవికిరణ్ సూచనల మేర వెల్లటూరు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తిప్పలకట్టలోని పాస్టర్ పల్లికొండ ప్రకాష్ సారథ్యంలో నడుపబడుచున్న వృద్ధాశ్రమంలో కేకును కట్ చేసి ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని వారందరికీ పండ్లు పంచిపెట్టి,భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలోకాట్రగడ్డ గోపాల్,మల్లిపెద్ది సాకేత్రేయ,రాయన రవితేజ,ఆరేపల్లి నాగప్రవీణ్ కుమార్,షేక్ మస్తాన్,పటాన్ శంషు, ఆరేపల్లి తేజ సాయి కృష్ణ,షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అధికార మార్పిడి తథ్యం: షాలెం రాజు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవలరాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బంగపాటు తప్పదని గ్రేస్ ఫౌండేషన్ అధినేత,టిడిపి నాయకులు కైతేపల్లి షాలెం రాజ్ పేర్కొన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు.గడచిన ఐదేళ్ల పాలనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరించి ప్రజల మద్దతు కోల్పోయింది అన్నారు.రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలియజేశారు. చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందటంతో పాటు రాజధాని నిర్మాణం జరుగుతుందని ప్రజలు భావించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతోనే వైసీపీ నేతలు ఎన్నికల సమయంలో రాజకీయాలకు పాల్ప డ్డారని షాలెంరాజు విమర్శించారు.ప్రజలు కోరుకున్న విధంగా తెలుగుదేశం కూటమికి సంపూర్ణ మెజారిటీ లభిస్తుందని ప్రజలు కోరుకున్న విధంగానే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల అనంతరం జరిగిన దాడులు విషయమై ఎన్నికల కమిషన్ సిట్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు.సిట్ బృందం నిష్పక్షపాతంగా విచారణజరిపి,కౌంటింగ్ సమయంలో కూడా రాష్ట్రంలో ఎటువంటి అల్లర్లు లేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఎన్నికల సంఘానికి షాలెంరాజు విజ్ఞప్తి చేశారు.

## ప్రకాశం పంతులు ఆశయ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి చర్యలు

### వర్ధంతిలో కలెక్టర్ దినేష్ కుమార్ ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయ స్ఫూర్తితో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఆంధ్రకేసరి వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ లోని ఆయన విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యపోరాట యోధునిగా, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పరిపాలనలో ప్రకాశం పంతులు తనదైన ముద్ర వేశారని కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని వివిధ రంగాలలో ఉన్నత స్థానానికి చేరాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలందరూ కూడా తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఆంధ్ర కేసరి మునిమనుమడు టంగుటూరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్లోని ఉద్యోగులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిస్థాయిలో కట్టడి చేయాలి:కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అధికారులు పూర్తిస్థాయిలో కట్టడి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. కృష్ణానది, గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాల వద్ద ఇసుక లభ్యమయ్యే ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి సోమవారం విస్తృతంగా పర్యటించారు. రేపల్లె నియోజకవర్గంలోని కొల్లూరు మండలం జువ్వలపాలెం, గాజులలంక, పెద్దలంక ఇసుక రేవులను, రేపల్లె మండలంలోని పెనుమూడి వద్ద ఇసుక లభ్యమయ్యే ప్రాంతాలను పరిశీలించారు. తదుపరి అద్దంకి నియోజకవర్గం లోని కొరిశపాడు మండలం అనమనమూరు గ్రామం గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతం ఇసుక రేవును పరిశీలించారు. గుండ్లకమ్మ నదిలో పూడికతీత తొలగింపు పనులు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కృష్ణానది, గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా స్పష్టం చేశారు. ఇసుక లభ్యమయ్యే రేవుల వద్ద ఇసుక తవ్వడానికి అక్రమంగా రవాణా చేయడానికి వాహనాలు తిరిగితే తక్షణమే సీజ్ చేయాలని హెచ్చరించారు. ఇసుక లభ్యమయ్యే నది పరివాహక ప్రాంతాలలో అనధికారిక తవ్వకాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో కట్టడి చేయాలన్నారు. ఇసుక లభ్యమయ్యే రేవుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వీఆర్వోలు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బాపట్ల జిల్లా పరిధిలోని అధికారిక, అనధికారిక ఇసుక రేవులపై నిఘా ఉంచాలన్నారు. ఇసుక రేవులోకి ఏటువంటి వాహనం ప్రవేశించరాదన్నారు. ఇసుక రేవుల వద్దకు



ఎలాంటి వాహనం వచ్చినా తక్షణమే సీజ్ చేయాలని రెవెన్యూ, పోలీసు అధికారులకు ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమరవాణా జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో పికెట్స్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పోలీస్, సెబ్ అధికారులు సంయుక్తంగా విధులు నిర్వహిస్తూ.. ఇసుక అక్రమ రవాణాలను కట్టడి చేయాలన్నారు. గతంలో ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడిన వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా,... ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తునట్లు ఆరోపణలు వస్తే పోలీస్, సెబ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

ఆయన వెంట అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, మైన్స్ ఏడి రాజేష్, రేపల్లె ఆర్డీవో హేలా షారోన్, చీరాల ఆర్డీవో జి.సూర్య నారాయణరెడ్డి, డిఎస్పీ టి.మురళీకృష్ణ, రెవెన్యూ, పోలీస్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## కౌంటింగ్ రోజున హింసకు పాల్పడితే కఠినచర్యలు : డిఎస్పీ





కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపు రోజు హింసాత్మక ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా కనిగిరి పట్టణంలోని చర్చి సెంటర్ నందు గొడవలు జరిగితే అల్లరి మూకలను అణిచివేయడంలో పోలీసుల చర్యలు ఏ స్థాయిలో ఉంటాయో తెలిపేందుకు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని చేపట్టారు. అల్లర్లకు పాల్పడే వారిని చెదరగొట్టడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం, గాల్లోకి కాల్పులు జరపడం, లాటీ చార్చ్‌లో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడం తదితర అంశాలను కళ్ళకు కట్టినట్లు ప్రజలకు చూపించారు. కౌంటింగ్ సందర్భంగా హింసకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి డిఎస్పి రత్నాకరం రామరాజు ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీఐ డి.వెంకటేశ్వరావు, ఎస్సైలు టి.త్యాగరాజు, పి.శివ నాగరాజు, టి.రమేష్ బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులకి ఘన నివాళి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 67 వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం గ్రామాభ్యుదయ సంస్థ ఆధ్వర్యంలో ఘననివాళులర్పించారు. సోమవారం సంస్థ చైర్మన్ బైరపునేని సూర్యనారాయణ నేతృత్వంలో ప్రకాశం పంతులుగారు జన్మించిన వినోదరాయుని పాలెంలో గల విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన ఆశయాలు, ఆలోచనలు మనకు ఆదర్శనీయమని, నిస్వార్థ, నిరాడంబర రాజకీయ నేతగా, ముఖ్యమంత్రిగా ఆయన సేవలు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని అన్నారు. గ్రామస్వరాజ్య సాధన సమితి అధ్యక్షులు జి.వీర భద్రాచారి మాట్లాడుతూ రాజకీయ నాయకులు, అధికారులు ప్రకాశం పంతులుగారి జీవన గమనాన్ని ఇలాంటి రోజు గుర్తు చేసుకొని ఆచరణకు ప్రయత్నించాలని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యావేత్త ఉన్నం చంద్రరావు, చల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావును కలిసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ పలువురు ప్రజాప్రతినిధులు నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్ కదిరి నివాసంలో కలసి పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం పోలింగ్ సరళి కనిగిరి రాజకీయాల చర్చించుకుని భారీ మెజారిటీతో గెలుస్తున్నట్లు కనిగిరి కొండపై వైసిపి జెండాను ఎగరవేస్తున్నామని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నీటి కోసం రోడ్డెక్కిన కొప్పోలు వాసులు

ఖాళీ బిందెలతో మహిళలు ఆందోళన

మున్సిపల్ యంత్రాంగం తీరుపై ఆగ్రహం

డబ్బులతో మంచి నీళ్లను కొనుకుంటున్నామని ఆవేదన

త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి





ఒంగోలు, మేజర్‌న్యూస్: నీటి కోసం కొప్పోలు వాసులు రోడ్డెక్కారు. మున్సిపల్ యంత్రాంగం తీరుపై కన్నెర్ర చేశారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. వివరాల్లోకి వెళితే ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు గ్రామంలో ప్రజలు నీటి కొరతతో అల్లాడిపోతున్నారు. నాలుగు రోజులకు ఒక సారి మున్సిపల్ వాటర్ వదులుతున్నారు. ఆ వాటర్ కాలనీలో మొదటి నాలుగు ఇళ్ళకు వచ్చి ఆగిపోతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. తమ సమస్య మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా 20 రోజుల క్రితం మున్సిపల్ డిఈ, ఏఈలు కాలనీలో పర్యటించారు. ఇంటింటికి పర్యటించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి వెళ్లారు. కాని ఇంత వరకు సమస్యను పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నిర్లక్ష్యంగా మున్సిపల్ అధికారులు - పూజారి రమేష్ బాబు

తమ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదంటూ కొప్పోలువాసి పూజారి రమేష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఎవ్వరిని అడిగినా నిర్లక్ష్యపు సమధానం చెబుతున్నారని ఆవేదన చెందారు. ట్యాప్ ద్వారా నీళ్ళు వస్తే పట్టుకోండి, లేదంటే ట్యాంకర్ల ద్వారా తెచ్చుకోండి అంటూ బుకాయిస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నీళ్ళు కొనుకుంటున్నాం: కాలనీ మహిళలు

మున్సిపల్ నీళ్ళు రాకపోవడంతో రూ 600 పెట్టిన వాటర్ ట్యాంకర్‌ను కొనుకుంటున్నటు మహిళలు చెబుతున్నారు. 60 ఎకరాల్లో ఉన్న మంచి చెరువులో వైసీపీ నేతలు చేపల పెంపకం చేపట్టారని, దీనివల్ల తమకు మంచినీరు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షపు నీళ్ళు పట్టుకొని అవసరాలు తీర్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కొప్పోలులో అందరికీ మంచినీళ్లు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.